
www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 13 | ఆగస్టు | 2026 | పేజీలు: 08



# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర..సత్యమన్న

## పేదలకు అండగా విశిష్ట సేవలు
## ఎర్ర సత్యమన్నకు ఘన నివాళులు
## మంత్రి వాకిటి శ్రీహరి



**మహబూబ్ నగర్, అక్షిత బ్యూరో:** పండుగ సాయన్న తర్వాత ప్రజల మనసులో చిరస్థాయిగా బ్రతికిన మహా నాయకుడు ఎర్ర సత్యమన్న అని రాష్ట్ర క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా ..మిగతా 2లో

# వదిలిపెట్టం వేటాడుతాం



## సూత్రధారులెవరో బయటకు రావాలి
## కాంగ్రెస్ హత్య రాజకీయాలు తగదు
## వెంగళ వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరు
## కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
## బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తాం
## కుమార్తె విద్య, భవిష్యత్ బాధ్యత నాదే
## రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాత దర్యాప్తు చేయాలి



**రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో :** సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పరామర్శించారు. వెంకటేశం మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కేటీఆర్.. ఆయన భార్య, తల్లి, కుమార్తెను ఓదార్చారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబం వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వెంకటేశం మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఘటన వెనుక అసలు కారణాలు, బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా వారిని వెలుగులోకి తీసుకురావాలని పోలీసులను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తున్నదని కేటీఆర్ అన్నారు. రాజకీయంగా తమను ఎదుర్కోవాలంటే ఎన్నికల్లో తలపడాలని, రాజకీయ విమర్శలు చేయవచ్చని, కేసులు పెట్టవచ్చని, కానీ సామాన్య ప్రజలను రాజకీయాలకు బలిపశువులుగా మార్చడం ఏమాత్రం సమర్థనీయం కాదని కేటీఆర్ అన్నారు. "రాజకీయ లబ్ధి కోసం అవసరమైతే మనుషుల ప్రాణాలు తీసే స్థాయికి రాజకీయాలు దిగజారడం అత్యంత ..మిగతా 2లో

# ఆధునిక సాగుతో అధిక ఆదాయం

## జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, అక్షిత బ్యూరో:** రైతులు బహుళ అంతస్తుల, సమీకృత వ్యవసాయ విధానాలను అవలంభించి అధిక ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం రఘునాథపల్లి, ఘనపూర్ (స్టేషన్) మండలాల్లోని పలు రైతుల వ్యవసాయ క్షేత్రాలను కలెక్టర్ పరిశీలించి, సాగు విధానాలు, నీటి వినియోగం, పంటల దిగుబడులు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులతో చర్చించారు.

బహుళ అంతస్తుల సాగుపై ప్రోత్సాహం రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామంలో ..మిగతా 2లో

# నిలిచిన ప్రగతి పనులు

## కక్ష సాధింపుతో సిద్దిపేట ప్రగతికి కత్తెర
## మళ్లీ మా ప్రభుత్వం రెట్టింపు వేగంతో ప్రగతి
## డ్రైవర్లు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి
## రోజూ 40 నిమిషాలు వాకింగ్ చేయాలి



**సిద్దిపేట, అక్షిత బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిద్దిపేట అభివృద్ధి కుంటుపడిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. గతంలో పరుగులు పెట్టిన అభివృద్ధి ప్రస్తుతం నిలిచిపోయిందని, రియల్ ఎస్టేట్‌తో పాటు వ్యాపారాలు కూడా పడిపోయాయని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లైట్ మోటార్ వెహికల్స్ అసోసియేషన్ సభ్యులకు ఇన్సూరెన్స్ బాండ్లను ఆయన పంపిణీ ..మిగతా 2లో

## నిలిచిన ప్రగతి పనులు

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. డ్రైవర్లు ప్రమాదాలకు గురైనప్పుడు వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడకూడదనే ఉద్దేశంతో ఎల్‌ఎంవీ అసోసియేషన్ సభ్యులందరికి జీవిత బీమా చేయించినట్లు హరీశ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తానని, భవిష్యత్తులోనూ డ్రైవర్ల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిద్దిపేట చిన్నబోయిందని హరీశ్‌రావు విమర్శించారు. రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు తగ్గడంతో పాటు వ్యాపారాలు మందగించాయని, ఎక్కడ చూసినా 'టు-లెట్' బోర్డులు కనిపిస్తున్నాయని అన్నారు. గతంలో కార్లు, డీసీఎంలకు నెలకు 15 వరకు గిరాకీలు వచ్చేవని, ప్రస్తుతం ఆరేడు గిరాకీలు రావడం కూడా కష్టంగా మారిందని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో సిద్దిపేటలో రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని, ప్రస్తుతం రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని ఆరోపించారు. పాత బస్‌స్టాండ్‌ను ఆధునికీకరించి పూర్తి చేశామని, అయితే ప్రస్తుతం 1000 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీ, శిల్పారామం, రైల్వే బ్రిడ్జి, టూరిజం ప్రాజెక్టు వంటి పనులు నిలిచిపోయాయని అన్నారు. సిద్దిపేటలో అన్ని రకాల విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఎంబీబీఎస్, అగ్రికల్చర్, వెటర్నరీ కాలేజీలను తీసుకొచ్చామని హరీశ్‌రావు తెలిపారు. కలెక్టరేట్ వద్ద సగం నిర్మాణంలో ఉన్న వెటర్నరీ కాలేజీని కొడంగల్‌కు తరలించడం సరికాదని విమర్శించారు. ఈ అంశాలపై తాను పోరాటం కొనసాగిస్తానని, భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిలిచిపోయిన అభివృద్ధి పనులను రెట్టింపు వేగంతో పూర్తి చేస్తామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, మందుల కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. మంచి రోజులు వస్తాయని, ఎవరూ ధైర్యం కోల్పోవద్దని ప్రజలకు సూచించారు. డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని హరీశ్‌రావు సూచించారు. రోజంతా వాహనాలు నడుపుతూ కూర్చోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజూ కనీసం 40 నిమిషాలు వాకింగ్ చేయాలని, చెమట పట్టేలా వ్యాయామం చేయాలని సూచించారు. గుట్కా, బీడీలు, సిగరెట్లు, మద్యం వంటి ఆరోగ్యానికి హాని చేసే అలవాట్లకు దూరంగా ఉండాలని, తక్కువగా తిని ఎక్కువగా నడవాలని చెప్పారు. అవకాశం ఉన్నవారు యోగా చేయాలని సూచిస్తూ, డ్రైవర్లు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబాలు సంతోషంగా ఉంటాయని పేర్కొన్నారు.

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర..సత్యమన్న

**మొదటి పేజీ తరువాయి...**

మహబూబ్‌నగర్ నగరంలోని ఎర్ర సత్యం చౌరస్తా వద్ద ఎర్ర సత్యమన్న విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ సారథ్యంలో జడ్చర్ల ఎమ్మెల్యేగా పనిచేసిన ఎర్ర సత్యం ప్రజలకు అందించిన సేవలు అమోఘమని కొనియాడారు. పండుగ సాయన్న నాడు పెద్దలను కొట్టి పేదలకు పంచినట్లు సత్యమన్న కాంపౌండ్ కు పోతే పేదవారికి న్యాయం జరిగేదని ఆయన గుర్తు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవా భావం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఎర్ర సత్యం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అక్తర్, , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బెక్కెరి మధుసూదన్ రెడ్డి, నాయకులు ఎస్టి సెల్ శేఖర్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శులు బుద్దారం సుధాకర్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సాయిబాబా, నాయకులు ఎన్ పి నేహా, మైత్రి యాదయ్య, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# వదిలిపెట్టం వేటాడుతాం



**మొదటి పేజీ తరువాయి...**

బాధాకరం. తెలంగాణ రాజకీయాల్లో దాదాపు 20 ఏళ్లుగా తాను ఉన్నానని, ఇంత దిగజారిన, ఇంత దరిద్రపుగొట్టు రాజకీయాన్ని ఎప్పుడూ చూడలేదని" కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

వెంకటేశం కుటుంబ పరిస్థితిని చూసి తీవ్ర భావోద్వేగానికి గురైన కేటీఆర్.. ఆయన చిన్నారి కుమార్తె తన తండ్రి కోసం ఎదురు చూస్తూ, మూడు రోజులుగా తినలేదని చెప్పడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. "ఆ పాప తన నాన్న రాలేదని బాధపడుతూ మూడు రోజులుగా తినలేదని చెబుతుంటే.. మనసున్న ఏ మనిషికైనా కళ్లల్లో నీళ్లు తిరగక మానవు. గుండె ద్రవించక మానదు" అని కేటీఆర్ అన్నారు. చిన్న పాత్రధారులను కాదు.. అసలు సూత్రధారులను గుర్తించాలి

వెంకటేశం మృతి ఘటనలో కొంతమంది కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసినప్పటికీ, వారు కేవలం పాత్రధారులు మాత్రమేనని, అసలు సూత్రధారులు ఎవరన్నది దర్యాప్తులో తేల్చాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. ఈ ఘటన వెనుక ఎవరున్నా, వారు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఘటనకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెబుతున్నప్పటికీ, వారిలో ఇద్దరిని మాత్రమే రిమాండ్‌కు పంపించి, మిగతా ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడంపై కూడా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు, తదుపరి చర్యలు పారదర్శకంగా ఉండాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులపై ఏమైనా ఒత్తిళ్లు ఉంటే వాటి మూలాలను కూడా వెలికితీయాల్సిన అవసరం ఉందన్నారు.

వెంకటేశం కుటుంబం నివసిస్తున్న ఇల్లు ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని కేటీఆర్ తెలిపారు. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులను ఆశ్రయించినప్పటికీ, నెలల తరబడి తిప్పించుకున్నారని కుటుంబ సభ్యులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు కేటీఆర్ వెల్లడించారు. "కుటుంబానికి ఇల్లు మంజూరు చేయండి. ఒకవేళ ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితి ఉంటే బీఆర్‌ఎస్ పార్టీ తరఫున మేమే ఇల్లు నిర్మించి ఇస్తాం. మీరు మా ప్రయత్నానికి అడ్డుగా ఉండొద్దని కలెక్టర్‌కు చెప్పాను" అని కేటీఆర్ తెలిపారు. కుమార్తె భవిష్యత్ బాధ్యత నాదే తాను కేవలం సిరిసిల్ల ఎమ్మెల్యేగా మాత్రమే కాకుండా, ఆ కుటుంబానికి మాట ఇచ్చిన సోదరుడిగా బాధ్యత తీసుకుంటున్నానని కేటీఆర్ అన్నారు. వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు వారి వెంటే ఉంటామని స్పష్టం చేశారు.

వెంకటేశం కుమార్తె ప్రస్తుతం 11 ఏళ్ల వయసులో, ఐదో తరగతి చదువుతున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఆ బాలిక పేరుపై రూ.3 లక్షలు డిపాజిట్ చేసినట్లు వెల్లడించారు. ఆమె మేజర్ అయిన తర్వాత ఆ మొత్తం అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా, బాలిక చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆమె చదువుతున్న పాఠశాల కరస్పాండెంట్‌తో తాను స్వయంగా మాట్లాడినట్లు చెప్పారు. పదో తరగతి వరకు బాలిక చదువుకు సంబంధించిన ఫీజులు తదితర ఖర్చుల విషయంలో తాను వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

"ఆమె పదో తరగతి తర్వాత ఏం చదువుకోవాలనుకున్నా, ఆమె చదువు కొనసాగించే బాధ్యత కూడా నేను తీసుకుంటాను. ఆ తల్లికి ఈ విషయంలో మాట ఇచ్చాను" అని కేటీఆర్ తెలిపారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కూడా బీఆర్‌ఎస్ పార్టీ తరఫున అందించినట్లు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా దర్యాప్తు చేయాలి ఈ ఘటనను రాజకీయ కోణంలో చూడకుండా, ఒక కుటుంబానికి జరిగిన అన్యాయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని కేటీఆర్ పోలీసు అధికారులను కోరారు. "దయచేసి ఇందులో రాజకీయాలు అవసరం లేదు. దీని వెనుక ఎంత పెద్దవాళ్లు ఉన్నా వారిని బయటకు తీసుకురండి. బాధిత కుటుంబానికి న్యాయం చేయండి" అని ఆయన పోలీసులను కోరారు.

వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలను కూడా కేటీఆర్ ప్రస్తావిస్తూ, ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు. ఈ విషయంలో స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. అయితే, ఈ ఆరోపణలపై పూర్తి స్థాయి దర్యాప్తు ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మేము వదిలిపెట్టం. ఆ పాప పెరిగి పెద్దయ్యే వరకు కూడా నేను స్వయంగా అండగా ఉంటాను. ఈ నేరం వెనుక ఎవరు ఉన్నారు? కుట్ర చేసింది ఎవరు? నేరానికి పాల్పడింది ఎవరు? అనే విషయాలను పూర్తిగా బయటకు తీసుకురావాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. "వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు మేము కుటుంబం వెంటే ఉంటాం. ఆ కుటుంబాన్ని ఒంటరిగా వదిలిపెట్టం. పోలీసు దర్యాప్తు నిష్పక్షపాతంగా సాగాలి. ఈ ఘటన వెనుక అసలు నిజాలు, బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా వారిని బయటకు తీసుకురావాలి" అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఆధునిక సాగుతో అధిక ఆదాయం

**మొదటి పేజీ తరువాయి...**

రైతు మంద రాములు సుమారు రెండు ఎకరాల్లో సాగు చేస్తున్న బహుళ అంతస్తుల వ్యవసాయ క్షేత్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. మునగ, సపోటా, సీతాఫలం, అరటి, అంజీర్, నిమ్మతో పాటు బీరకాయ, సొరకాయ తదితర పంటలను ఒకే భూమిలో సాగు చేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. పంటల సాగుకు చేసిన పెట్టుబడి, నిర్వహణ వ్యయం, దిగుబడులు, మార్కెటింగ్, ప్రభుత్వ సబ్సిడీల వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు.

డ్రిప్ ఇరిగేషన్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రతి మొక్కకు అవసరమైన మేరకు నీటిని అందించాలని సూచించారు. తీగజాతి కూరగాయలకు పందిర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ పథకాల ద్వారా అర్హత మేరకు సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతులు పండించిన ఉత్పత్తులకు మెరుగైన ధర లభించేలా స్థానిక మార్కెట్లతో పాటు రైతు బజార్లు, ఇతర విక్రయ కేంద్రాల్లో మార్కెటింగ్ అవకాశాలను అన్వేషించాలని సూచించారు.

### డ్రిప్, మల్చింగ్‌తో నీటి పొదుపు

ఘనపూర్ (స్టేషన్) మండలంలో రైతు ఊర లింగయ్య సాగు చేస్తున్న సుమారు 8 ఎకరాల



వ్యవసాయ క్షేత్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. గతంలో వరి సాగు చేసిన రైతు ప్రస్తుతం టమోటా, చిక్కుడు, బంతి, బెండకాయ వంటి కూరగాయలు, పూల పంటలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణ చేపట్టడం ద్వారా నిరంతర ఆదాయాన్ని పొందే అవకాశాలను కలెక్టర్ వివరించారు. మల్చింగ్ విధానంతో నేలలో తేమను కాపాడటంతో పాటు కలుపు మొక్కల పెరుగుదలను నియంత్రించవచ్చని తెలిపారు. డ్రిప్ మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటిని నేరుగా మొక్కల వేర్లకు అందించి నీటి వృథాను తగ్గించాలని సూచించారు. రైతు పొలంలో ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించేలా డెమో ప్లాట్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

### ఫార్మ్ పాండ్స్, ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యం

ఘనపూర్ (స్టేషన్) మండలం ఛాగల్ గ్రామంలో రైతుల వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన కలెక్టర్ ఫార్మ్ పాండ్స్, డ్రిప్ ఇరిగేషన్, ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై రైతులతో మాట్లాడారు. వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకునేలా ఫార్మ్ పాండ్స్ నిర్మాణాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.

పత్తి, కంది తదితర పంటలను పరిశీలించిన ఆయన పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, కలుపు నివారణ, పురుగులు--తెగుళ్ల నియంత్రణపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటికి అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ, సూక్ష్మ సాగునీటి పద్ధతులు, మెరుగైన మార్కెటింగ్ సదుపాయాల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అధికారులు నిరంతరం రైతులకు సాంకేతిక సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో డీఏఓ అంబికా సోనీ, డీఆర్డీఓ భాస్కర్, కేవీకే శాస్త్రవేత్త రమ్య, ఉద్యానవన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక మృతికి న్యాయం జరిగే వరకు

# అండగా ఉంటాం



**ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు**

ఐజ అక్షిత న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం ఏక్లాస్‌పురం గ్రామానికి చేరుకొని డాక్టర్ ప్రియాంక కుటుంబాన్ని అలంపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు విజయుడు బుధవారం పరామర్శిస్తూ. ప్రియాంక చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ ..... ప్రియాంకను కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయం అందేలా కృషి చేస్తామని. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కలిసి రూ. 2 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ప్రియాంక కుటుంబంలో ఒకరికి తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించాలని. ప్రియాంక మృతికి కారకులైన వారికి కఠిన శిక్ష పడేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అప్పుడే ఆమె ఆత్మకు శాంతి చేకూరుతుందని ఎమ్మెల్యే అన్నారు.

అలాగే తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావుతో స్థానిక శాసనసభ్యులు విజయుడు ప్రియాంక కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడించడం జరిగింది. కేటీఆర్ మాట్లాడుతూ మీ కుటుంబానికి అండదండలుగా ఉంటామని, అన్ని విధాలుగా బిఆర్ఎస్ పార్టీ తోడుగా నీడగా నిలుస్తుందని, ప్రియాంక చావుకి కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు టిఆర్ఎస్ విద్యార్థి విభాగం కురువపల్లయ్య మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు,వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనగర్‌లో సీసీ డ్రైన్ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన



కరీంనగర్ అక్షిత బ్యూరో: నగర పాలక సంస్థ పరిధిలోని 26వ డివిజన్ ఆదర్శనగర్‌లో రూ. 10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ డ్రైన్ పైప్‌లైన్ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం నగర పాలక సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు.ఆదర్శనగర్‌లో చేపట్టనున్న సీసీ డ్రైన్ పైప్‌లైన్ పనులు పూర్తయిన అనంతరం కాలనీవాసులకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించడంతో పాటు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్షుడిగా సుక్క స్వామి

**చౌటుప్పల్ మండల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కమిటీ....**

**ఉపాధ్యక్షులుగా ఎర్ర శివ, వరికుప్పల మహేష్**



చౌటుప్పల్ /అక్షిత న్యూస్: చౌటుప్పల్ మండలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్షుడుగా సుక్క స్వామి, ఉపాధ్యక్షులుగా ఎర్ర శివ, వరికుప్పల మహేష్. ప్రధాన కార్యదర్శిగా వనం రుపి, కోశాధికారి గా రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, సహాయ కార్యదర్శిగా పల్లెర్ల సుజిక్ ,ప్రచార కార్యదర్శిగా పగడాల శంకర్, కార్యవర్గ సభ్యులుగా మలిగె రవి, పగిళ్ల మహేష్, దాకోజీ వెంకట శివకుమార్, జాజుల రామకృష్ణ, పెదకంటి నాగేంద్ర లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సుక్క స్వామి మాట్లాడుతూ... తన నియామకంకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తూర్పునూరు సాయిల్ గౌడ్, చింతల గణేష్, భారత మధు, ఒరగంటి వెంకటేష్, నందగిరి పరమేష్, జక్క చలమందరెడ్డి, పాల్గొన్నారు.

## రాయితీపై కంది విత్తనాలు

**మండల వ్యవసాయ అధికారి రవి**




ఇటిక్యాల అక్షిత న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలో రాయితీపై కంది మరియు మినుములు విత్తనములు అందుబాటులో కలవు. విత్తనముల వివరం పి ఆర్ జి 176 అను కంది రకము (నాలుగు) కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ 520 రూపాయలు రాయితీ రూ 120 రూపాయలు రైతు చెల్లించవలసినది రూ 400 రూపాయలు అందుబాటులో ఉన్న స్టాకు 141 ప్యాకెట్లు. ఎల్ ఆర్ జి 52 అను కంది రకము నాలుగు కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ 520 రూపాయలు రాయితీ పోను రూ 120 రూపాయలు రైతు చెల్లించవలసినది రూ 400 రూపాయలు అందుబాటులో ఉన్న స్టాకు 125 ప్యాకెట్లు ఆశ కంది రకము నాలుగు కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ 520 రూపాయలు రాయితీ పోను రూ120 రూపాయలు రైతు చెల్లించవలసినది రూ 400 రూపాయలు అందుబాటులో ఉన్న స్టాకు 125 ప్యాకెట్లు మినుములు విత్తనాలు వి బి ఎన్ 8 రకము నాలుగు కేజీల పాకెట్ పూర్తి ధర రూ 528 రూపాయలు. రాయితీ ఫోన్ రూ120 రూపాయలు. రైతులు చెల్లించవలసింది రూ 408 రూపాయలు. అందుబాటులో ఉన్న స్టాక్ 62 ప్యాకెట్లు ఉన్నవని వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు. విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించాలనీ వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.

## అర్హులైన వారందరికీ పెన్షన్లు అందజేయాలి

**మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత**

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా**




చౌటుప్పల్ /అక్షిత న్యూస్: చౌటుప్పల్ మున్సిపాలిటీలోన అర్హులైన పేద ప్రజలందరికీ అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా ఎండి పాషా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు పెన్షన్లను డబల్ చేస్తానని హామీ ఇచ్చి, అధికారం రాగానే పేద ప్రజలను విస్మరించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు లేవని చెప్పి వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వకుండా, కేవలం మిగతా పెన్షన్లను ఇచ్చి హామీలను దాటవేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అర్హులైన వారికి అందరికీ అన్ని రకాల పెన్షన్ ఇవ్వాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ నాయకులు బండారు నరసింహ, ఆకుల ధర్మయ్య, గోపగోని లక్ష్మణ్ గౌడ్, బత్తుల శ్రీశైలం గౌడ్, భావనల పెళ్లి స్వామి, బత్తుల లక్ష్మయ్య, సప్పిడి శ్రీనివాసరెడ్డి, సిల్వేరు జంగయ్య, మగుదల రాములు, బాబు, బిక్షపతి, తూర్పునూరి మల్లేశం పాల్గొన్నారు.

## శుద్ధకల్ అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు ఆటపాటలతో విద్యాబోధన



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి మండల పరిధిలోని శుద్ధకల్లు గ్రామంలో అంగన్వాడి సెంటర్లో విద్యార్థుల కు ఆటపాటలతో విద్యాబోధన నేర్పించడం జరుగుతుంది. సెంటర్లో టీచర్ స్వప్న ఉండడంతో విద్యార్థుల కు ఆటపాటలు ఆడిస్తూ విద్యార్థులు చేస్తున్నారు. గ్రామంలో ఉన్న 3–5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పౌష్టికా హారం విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కెలావత్ శ్రీనును పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం జెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నెమల్లి గుట్ట తండాకు చెందిన కెలావత్ శ్రీను ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి కెలావత్ శ్రీనును పరామర్శించారు. వైద్యులను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం శ్రీను కుటుంబ సభ్యులను కలిసి ధైర్యంగా ఉండాలని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5,000 /- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే శ్రీనుకు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జోగయ్య, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,మాజీ సర్పంచ్ అంజి నాయక్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము నగేష్,సీనియర్ నాయకులు ప్రసాద్, జెపల్లి గ్రామ వార్డు సభ్యులు గోపాల్ నాయక్, బిఆర్ఎస్వి నాయకులు తరుణ్,కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల్లో జూరాల -35 కాలువ సైఫాన్ గేట్ ఏర్పాటు

**చిన్నదగడ సమీపంలో కొత్త సైఫాన్ గేట్ ఏర్పాటు చేసి నీటి విడుదలకు చర్యలు**



**చిన్నంబావి, అక్షిత న్యూస్:** చిన్నంబావి జూరాల డి-35 కాలువకు సంబంధించిన చిన్నదగడ సమీపంలోని సైఫాన్ గేట్ వద్ద కొత్త గేటును ఈరోజు అమర్చారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు, కాంగ్రెస్ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ సారథ్యంలో పనులు వేగంగా చేపట్టి 48 గంటల్లో పూర్తి చేశారు.రాత్రి ఒంటిగంట వరకు పనులు కొనసాగించి, మరుసటి రోజు ఉదయం 6 గంటలకే సిబ్బంది తిరిగి పనులను ప్రారంభించారు. కొత్త సైఫాన్ గేటును అమర్చడంతో పాటు గేటును పూర్తిగా దించి నీటిని విడుదల చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా అత్యవసరంగా పనులు చేపట్టి పూర్తి చేసినట్లు నాయకులు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి టి.ఏ. శ్రీను, కాంగ్రెస్ యువ నాయకుడు బాలకృష్ణ, శివ మల్లయ్య, వెంకట్రావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ రెడ్డి, లస్కర్లు తదితరులు పాల్గొన్నారు.కొత్త సైఫాన్ గేట్ ఏర్పాటు చేసి నీటిని విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నాం

**దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

**దేవరకద్ర ,అక్షిత న్యూస్:** దేవరకద్ర నియోజక వర్గం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నోట్స్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే .జి. మధుసూదన్ రెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని అన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు, పౌష్టికాహారం అందించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, విద్యారంగంపై 38 సార్లు సమీక్ష సమావేశం







నిర్వహించారని తెలిపారు, గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి ఏనాడు విద్యా వ్యవస్థ పై సమీక్ష నిర్వహించలేదని తెలియజేశారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలో మాజీ ఐఏఎస్ ఆకునూరు మురళి నేతృత్వంలో విద్యా కమిషన్ వేసి విద్యా కమిషన్ ద్వారా పాఠశాలలు, కళాశాలలను పరిశీలించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా నిపుణులతో చర్చించి రూపొందించిన సూచనల ఆధారంగా సంస్కరణలను అమలు చేస్తున్నామని తెలిపారు.

విద్యార్థులు ఆకలితో చదవాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని అమలు చేయడంతో పాటు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు.

విద్యా కమిషన్ సూచన మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోర్డులు, నోట్‌బుక్స్, విద్యా సామగ్రి, మెరుగైన తరగతి గదులు, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**మేయర్ కోలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని నగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ అన్నారు. బుధవారం నగరంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిన మేయర్ పాఠశాల ఆవరణలో అరటి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని, చిన్నప్పటి నుంచే ప్రకృతిపట్ల ప్రేమ, చెట్ల పట్ల బాధ్యతాభావం అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాలలు విద్యతో పాటు సామాజిక బాధ్యతలను పెంపొందించే కేంద్రాలుగా ఉండాలన్నారు.అనంతరం విద్యార్థులకు సువర్ణప్రాశన చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న విద్యా, ఆరోగ్య, పర్యావరణ కార్యక్రమాలను మేయర్ అభినందించారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుగ్గిళ్లపు రమేష్, ఏపీపీ చంద్ర, మాసం గణేష్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా... కొప్పుల ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక





**ఇటిక్యాల అక్షిత. న్యూస్:** ఇటిక్యాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మునగాల గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ , ఇటిక్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుక్మానంద రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో సమావేశం నిర్వహించారు. అనంతరం సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రభాకర్ రెడ్డి ని డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ మాట్లాడుతూ... మండలంలోని సర్పంచులందరూ సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండాలని సంపత్ సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సంపత్ అన్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రభాకర్ రెడ్డి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ కి శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి గ్రంథాలయానికి పూర్వవైభవం తేవాలి

**పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**అధ్వాన్నంగా మారిన భవనం, కరువైన మౌలిక వసతులు**

**పోటీ పరీక్షల పుస్తకాలు లేక అభ్యర్థుల అవస్థలు**

**కలెక్టర్, ఎమ్మెల్యే మందుల సామెలు స్పందించాలని విజ్ఞప్తి**




**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయం సరైన నిర్వహణ లేక వెలవెలబోతోంది. ఒకప్పుడు జ్ఞాన మందిరంగా విలసిల్లిన ఈ లైబ్రరీ, ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యం వల్ల మూలన పడింది. భవనం శిథిలావస్థకు చేరడం, పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాఠకులు ఇటువైపు రావడానికే భయపడుతున్నారు.

**పోటీ పరీక్షల అభ్యర్థులకు శాపంగా మారిన వైనం:**

ప్రస్తుతం రాష్ట్రంలో విద్యావంతులైన యువతీయువకులు ఎందరో ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయలేని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఈ గ్రంథాలయమే ఏకైక ఆధారం. అయితే, ఇక్కడ కనీసం కూర్చోవడానికి కుర్చీలు, టేబుళ్లు కూడా సరిగ్గా లేవు. తాగునీరు, మరుగుదొడ్ల వంటి కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళా అభ్యర్థులు, విద్యార్థినులు లైబ్రరీలో ఎక్కువ సమయం గడపలేకపోతున్నారు.

**అప్‌డేటెడ్ పుస్తకాలు నిల్:**

మారుతున్న సిలబస్‌కు అనుగుణంగా గ్రంథాలయంలో సరికొత్త ఉద్యోగ సమాచార పుస్తకాలు, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ మెటీరియల్స్ అందుబాటులో లేవు. పాత పుస్తకాలతోనే కాలం వెళ్లదీస్తుండటంతో విద్యావంతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ లైబ్రరీగా మార్చడం దేవుడెరుగు, కనీసం రోజువారీ దినపత్రికలు, విద్యా మేగజైన్లు కూడా సక్రమంగా రావడం లేదని పాఠకులు ఆవేదన చెందుతున్నారు.

**తక్షణమే ఆధునీకరించాలి:**

గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ గారు, స్థానిక శాసనసభ్యులు మందుల సామెలు గారు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ గ్రంథాలయాన్ని తక్షణమే ఆధునీకరించి, అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలు, వై-ఫై ఇంటర్నెట్ సౌకర్యం, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని విద్యావంతులు, విద్యార్థి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎరువుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం కొత్త యాప్

**ఆందోళనలో రైతన్నలు..**

**అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు**






**ఇచ్చోడ అక్షిత న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన యాప్ ద్వారా యూరియా, డీఏపీ ఎరువుల కొనుగోళ్ల కోసం వినియోగిస్తున్న రైతులు వివిధ కార ణాల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం మరో కొత్త యాప్ (ఫ్రేమ్ వర్క్, ఫర్టిలైజర్ సేల్ – (ఎఫ్ ఎఫ్ సెల్ )ను అమలు లోకి తెచ్చింది. యూరియా, డీఏపీ తో పాటు ఇకపై కాంప్లెక్స్ ఎరువులు కావాలన్నా రైతులు కేంద్రం అమలులోకి తెచ్చిన యాప్ ద్వారానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూరియా కావాలం టే ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునే వ్యవస్థ రావడంతో అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇక నుంచి యూరియాతో పాటు మిగిలిన ఎరువులు సైతం యాప్‌లోనే బుక్ చేసుకునే కొత్త వ్యవస్థను కేంద్రం అమలులోకి తీసుకువచ్చింది. యూరియాతో పాటు డీఏపీ, పొటాష్, ఇతర కాంప్లెక్స్ ఎరువులు కూడా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో కర్షకులకు మరిన్ని కష్టాలు తప్పేలా లేవనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలలుగా యూరి యా కోసం రైతులు పడరాని పాట్లు పడిన విషయం తెలిసిందే. ఇక ఇతర ఎరువుల కొనుగోళ్లకు అవస్థలు తప్పేలా లేవంటున్నారు రైతులు. చాలా మంది రైతులు నిరక్షరాస్యులుగా ఉన్నారు. స్మార్ట్ సెల్ ఫోన్ వాడకం తెలియని వారు యాప్‌లో యూరియాను ఎలా బుక్ చేసుకోవాలో తెలియక అష్టకష్టాలు పడు తున్నారు. ఈ తరుణంలో మిగతా వాటిని కూడా ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవాలని వ్యవసాయ అధికా రులు చెబుతున్నారు. దీంతో రైతుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది. దీనిపై ఎలాంటి ఆందోళన అవసరం లేదంటూ గ్రామాల వారీగా రైతులకు ఏఈవో లు అవగాహన కల్పిస్తున్నారు. వాట్సప్ గ్రూప్ లలో ఈ యాప్ గురించి వీడియోలు షేర్ చేస్తూ, ఏవిధంగా బుక్ చేసుకోవాలంటూ చైతన్యం పరుస్తున్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో యూరియాతో పాటు డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఎక్కువగా జరుగుతోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సుమారి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అవసరమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన యాప్‌తోనే యరియా కొనుగోలుకు కుస్తీలు పడుతున్న రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం మరో షాక్ ఇచ్చిందనీ అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. యూరియా యాప్‌ను రద్దు చేస్తూ దాని స్థానంలో కొత్త యాప్ (ఫ్రేమ్ వర్క్, ఫర్టిలైజర్ సేల్ – (ఎఫ్ ఎఫ్ సెల్ )ను అమలు లోకి తెచ్చింది. ఇక నుంచి ఏ రకమైన ఎరువులు పొందాలన్నా ఈ యాప్ ద్వారా నే బుక్ చేసుకోవాలి. ఎరువులు కావాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. లేకపోతే ఆధార్ ఆధారంగా యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ తర్వాతనే అవ సరమైన ఎరువులను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధనలు పాటించకపోతే ఎరువుల కొనుగోలు సాధ్యపడదు. ఉమ్మడి జిల్లాలో పరిమితికి మించి రైతులు యూరియా, డీఏపీతో పాటు నాణ్యత లేని ఎరువులను ఉపయోగిస్తుండటం వల్ల పొలాలు భూసారాన్ని కోల్పోతున్నాయి. అంతేకాకుండా దిగు బడులు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం సరి కొత్త యాప్‌ను అమలులోకి తెచ్చిందని వ్యవసాయ శాఖ

## నేడు సీపీఐ ప్రజా చైతన్య యాత్ర



**మహబూబాబాద్, అక్షిత బ్యూరో:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఈరోజు మరిపెడ మండలంలో ప్రజా చైతన్య పాదయాత్ర నిర్వహించనున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి మారాగాని బాలకృష్ణ తెలిపారు. బంగ్లా గ్రామం నుంచి ప్రారంభమయ్యే యాత్ర మరిపెడ, గిరిపురం, వెంకంపాడు, బాగోజిగూడెం, ఆనేపురం, నీలికుర్తి గ్రామాల మీదుగా సాగనుంది. ధరల పెరుగుదల, రైతు, విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్దుల్ రషీద్, రాజేష్, నగేష్, వాల్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జమిస్తాపూర్‌లో రీసర్వే పనులను పరిశీలించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్. బి. హరిప్రియ



**మహబూబ్ నగర్ , అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్ రూరల్ మండలం జమిస్తాపూర్ గ్రామంలో చేపడుతున్న రీసర్వే పనులను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ బుధవారం పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే ప్రక్రియ, పనుల పురోగతిని ఆమె సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యాడాస్ట్రల్ పరిధిలో లేని గ్రామాల రీసర్వే పనులను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్, మహబూబ్‌నగర్ రూరల్ మండల తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్‌లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజకవర్గంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో తిరంగా ర్యాలీ ని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో బీజేపీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు పాల్గొని జాతీయ జెండాను చేతబూని దేశభక్తి నినాదాలతో ముందుకు సాగారు. జాతీయ జెండా, దేశభక్తి నినాదాలతో సాగిన ఈ ర్యాలీ కొల్లాపూర్ లో దేశభక్తి స్ఫూర్తిని చాటిచెప్పింది. ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశం పట్ల గౌరవం, జాతీయతా భావాన్ని చాటుదాం. తిరంగా మన గర్వం, తిరంగా మన స్వాభిమానం, తిరంగా మన దేశ ఐక్యతకు ప్రతీక అని పిలుపునిచ్చారు. ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం



రామన్నపేట అక్షిత ప్రతినిధి: భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడిగా ప్రసిద్ధి గాంచిన ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి ని పురస్కరించుకుని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానా చార్యులు ఆచార్య రాహత్ ఖాన్ మాట్లాడుతూ, భారతదేశంలో గ్రంథాలయాల స్థాపన, అభివృద్ధి కోసం ఎస్.ఆర్. రంగనాథన్ జీవితాంతం విశేష కృషి చేశారని తెలిపారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథపాలకులు డాక్టర్ రాచమళ్ల శ్రీను మాట్లాడుతూ, లండన్ విశ్వవిద్యాలయంలో గ్రంథాలయ శాస్త్రాన్ని అభ్యసించిన రంగనాథన్ భారతదేశానికి తిరిగి వచ్చి గ్రంథాలయ శాస్త్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. రత్నమంజుల, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. కిషన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. లక్ష్మీనీలిమతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి: భూత్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో పారిశుద్ధ్య చర్యలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆయన, విద్యార్థులు, ఉపాధ్యాయులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పాఠశాల అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో ఎక్కడా చెత్త, వ్యర్థ పదార్థాలు పేరుకుపోకుండా చూడాలని, పిచ్చిమొక్కలు, పొదలు, కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ముఖ్యంగా పాములు దాగేందుకు అవకాశం ఉన్న పొదలు, చెత్తాచెదారం, ఇతర ప్రదేశాలను పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు. విద్యార్థులు, సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పాము కాట్ల నివారణకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్య ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## స్వతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు




నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: ఈనెల 15వ తేదీన జరిగే స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కల్వకుర్తి మండల పరిధిలోని గుండూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిహెచ్ఎం వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు,ఆటల పోటీలు కబడ్డీ కోకో వాలీబాల్ క్విజ్ వ్యాసరచన తదితర ఆటల పోటీలు నిర్వహించి స్వతంత్ర దినోత్సవ రోజు అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి,ఎయిడ్స్ నివారణపై రెండు నెలల ఇంటెన్సిఫైడ్
# ఐఈసీ క్యాంపెయిన్ ప్రారంభం

### జిల్లా కలెక్టర్ డా సత్య శారద




వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ జిల్లాలో హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్‌ను బుధవారం ఎంజీఎం హాస్పిటల్ అకాడమిక్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు నెలల పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నియంత్రణలో జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.




హెచ్ఐవి వ్యాప్తి, నివారణపై విస్తృత అవగాహన అవసరమన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద బాధిత పిల్లలకు పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవితో ప్రభావిత పిల్లలకు జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పోషణ కిట్లను అందించారు. అనంతరం హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి, ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. రామ్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డా. ఐ. ప్రకాష్,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను
# వెంటనే పరిష్కరించాలి

**మోడల్ స్కూల్,ఎయిడెడ్ స్కూళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి...**

**ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందజేయాలి...**

**ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత**

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మమత, మండల అధ్యక్షులు కే శ్రీనివాస్**



చౌటుప్పల్ /అక్షిత న్యూస్: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ పోరాట కమిటీ ఇచ్చిన దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉపాధ్యాయ సంఘం ఎమ్మార్వో వీరా భాయి కి వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నేతలు మాట్లాడుతూ...పిఆర్సి నివేదికను 2023 నుంచి అమలు చేయాలన్నారు.ఉపాధ్యాయ, పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న డి ఏ లను మంజూరు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం మెమో నంబర్ 57 ను ఇంప్లిమెంట్ చేస్తూ 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింపజేయాలన్నారు.సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ ను అమలుపరచాలని తెలిపారు. జీవో నెంబర్ 25న సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు, 40 మంది విద్యార్థులకు పైగా ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్,తరగతికి ఒక తరగతి గది ఉండేటట్లు చూడాలని కోరారు. అన్ని యాజమాన్య ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతి షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని,ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి డిప్యూటీ ఈవో,ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని తెలిపారు. ఆర్టిఇ చట్టాన్ని సవరించైనా సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలన్నారు. ఈ హెచ్ సి టి పేరుతో గత మూడు నెలలుగా వేతనం నుండి మినాయింపు చేస్తున్నప్పటికీ వైద్య సౌకర్యాలు అందడం లేదు తక్షణమే వైద్య సౌకర్యాలు అందే విధంగా చూడాలన్నారు. కేజీబీవీ,యుఆర్ఎస్ మరియు సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం బేసిక్ పే అమలు చేయాలి. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలి. కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల లాగా అన్ని రకాల సెలవులు, సౌకర్యాలు, హెల్త్ కార్డులు వర్తింపజేయాలన్నారు. మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు.మోడల్ స్కూల్,ఎయిడెడ్ స్కూళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని టీచర్లకు హెల్త్ కార్డులు, ప్రమోషన్లు కల్పించాలన్నారు. గురుకుల పాఠశాలల టైం టేబుల్ శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలని,కాంట్రాక్ట్ టీచర్లుగా పనిచేస్తున్న 2008 డీఎస్సీ ఉపాధ్యాయులను పర్మినెంట్ చేయడంతో పాటు విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభమైన తర్వాత ఉపాధ్యాయులను శిక్షణల పేరిట తరగతి గదికి దూరం చేయరాదని ప్రభుత్వాన్ని కోరారు. వేసవి సెలవులోనే అన్ని రకాల శిక్షణలను పూర్తి చేయాలి, బోధనేతర పనులను అప్పజెప్పరాదు అనే డిమాండ్లతో చౌటుప్పల్ మండల్ తహసిల్దార్ వీరాబాయి ద్వారా ప్రభుత్వానికి నమోరెండం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మమత, మండల అధ్యక్షులు కే శ్రీనివాసు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ పరమేశం, మండల ఉపాధ్యక్షులు ఈ విజయ ప్రతాప్, మండల కోశాధికారి వీ నరేష్, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు రామలింగయ్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు

**వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి**

**ఐదు నెలల్లో మూడు కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాం**

**ప్రత్యేక బడ్జెట్ సమావేశాన్ని కూడా విజయవంతంగా పూర్తి చేశాం**

**మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపణలకు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘాటు కౌంటర్**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగరపాలక సంస్థలో మూడు నెలలుగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించలేదని, మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని మాజీ మేయర్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ చేసిన ఆరోపణలను కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. గత ఐదు నెలల కాలంలో మూడు పర్యాయాలు కౌన్సిల్ సమావేశాలు నిర్వహించామని, అంతేకాకుండా నగర అభివృద్ధికి అత్యంత కీలకమైన బడ్జెట్ సమావేశాన్ని కూడా ప్రత్యేకంగా నిర్వహించి బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదంతో అమలు చేస్తున్నామని తెలిపారు. "కౌన్సిల్ సమావేశాలు జరగడం లేదని చెప్పడం పూర్తిగా అసత్యం. జరిగిన సమావేశాలన్నీ నగరపాలక సంస్థ అధికారిక రికార్డుల్లో ఉన్నాయి. అలాంటప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యం" అని మేయర్ పేర్కొన్నారు.

**"మాజీ మేయర్‌గా పనిచేసిన వ్యక్తికే నిబంధనలు తెలియవా"**

సర్దార్ రవీందర్ సింగ్ గతంలో ఇదే నగరానికి మేయర్‌గా పనిచేశారని గుర్తు చేసిన మేయర్, మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలన, కౌన్సిల్ సమావేశాల నిర్వహణ, అజెండా ప్రక్రియ, అధికారిక విధానాలపై ఆయనకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. "మాజీ మేయర్ హోదాలో పనిచేసిన వ్యక్తి అధికారిక రికార్డులను పరిశీలించకుండా, జరిగిన సమావేశాలను కూడా జరగలేదని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే" అని ఆయన విమర్శించారు.

**కౌన్సిల్‌కు భయపడాల్సిన అవసరం మాకు లేదు**

ప్రజా సమస్యలపై చర్చించేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నామని మేయర్ స్పష్టం చేశారు. "కౌన్సిల్ ప్రజాస్వామ్య వేదిక. కార్పొరేటర్లు తమ డివిజన్ల సమస్యలను ప్రస్తావించేందుకు సమావేశాలు నిర్వహించడం మా బాధ్యత. అందుకే ఐదు నెలల్లో మూడు సమావేశాలు నిర్వహించాం. బడ్జెట్‌ను కూడా కౌన్సిల్ ముందుకు తీసుకువచ్చి చర్చించి ఆమోదించాం. భయపడే వారమైతే ఈ సమావేశాలు ఎందుకు నిర్వహిస్తాం" అని ప్రశ్నించారు.

"ప్రజలకు లెక్కలతో సమాధానం చెబుతున్నాం"

ఆరోపణలు చేయడం సులభమని, కానీ ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందని మేయర్ అన్నారు."ఐదు నెలలు -- మూడు కౌన్సిల్ సమావేశాలు -- ఒక ప్రత్యేక బడ్జెట్ సమావేశం. ఇది రాజకీయ ప్రకటన కాదు. నగరపాలక సంస్థ రికార్డుల్లో పరిశీలించగలిగే వాస్తవం. ఏ సమావేశం ఎప్పుడు జరిగింది, ఏ అజెండాపై చర్చ జరిగింది, ఏ నిర్ణయాలు తీసుకున్నారు అన్న వివరాలన్నీ అధికారిక రికార్డుల్లో ఉన్నాయి" అని తెలిపారు.

**ఫిర్యాదుల రాజకీయాల కంటే అభివృద్ధికి సహకరించండి**

కరీంనగర్ నగరంలో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, మౌలిక వసతులు, విలీన గ్రామాల అభివృద్ధి తదితర అంశాలపై నగరపాలక సంస్థ నిరంతరం పనిచేస్తోందని మేయర్ పేర్కొన్నారు."ప్రతి అంశాన్ని రాజకీయ వివాదంగా మార్చడం వల్ల అభివృద్ధి జరగదు. మీరు కూడా ప్రజలు ఎన్నుకున్న కార్పొరేటర్. మీ డివిజన్ సమస్యలను తీసుకురండి. నగర అభివృద్ధికి అవసరమైన సూచనలు చేయండి. మంచి సూచన ఉంటే స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అభివృద్ధికి కలిసి పనిచేద్దాం" అని పిలుపునిచ్చారు.

**'సోయి లేదా' అని అడిగే ముందు వాస్తవాలు తెలుసుకోండి**

"మున్సిపల్ కౌన్సిల్ సమావేశంపై సోయి లేదా" అని చేసిన వ్యాఖ్యపై మేయర్ స్పందిస్తూ "మాకు కౌన్సిల్‌పై పూర్తి అవగాహన ఉంది. నగర ప్రజల సమస్యలపై కూడా పూర్తి బాధ్యత ఉంది. అందుకే ఐదు నెలల్లో మూడు కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాం. బడ్జెట్ సమావేశాన్ని కూడా పూర్తి చేశాం. 'సోయి లేదా?' అని ప్రశ్నించే ముందు జరిగిన సమావేశాల గురించి తెలుసుకునే సోయి కూడా ఉండాలి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

**రాజకీయాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు**

కౌన్సిల్ సమావేశాలు, నగర అభివృద్ధి వంటి అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలని మేయర్ సూచించారు."విమర్శలను స్వాగతిస్తాం. నిర్మాణాత్మక సూచనలను స్వీకరిస్తాం. ప్రజా సమస్యలను కౌన్సిల్‌లో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. కానీ జరిగిన దాన్ని జరగలేదని చెప్పడం, వాస్తవాలను వక్రీకరించి ప్రజల్లో అపోహలు సృష్టించడం మాత్రం అంగీకరించం. కరీంనగర్ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వారికి వాస్తవాలు తెలుసునన్నారు.మాటల రాజకీయాలు కాదు పనులతో సమాధానం చెబుతామని, ఆరోపణలు కాదు, అభివృద్ధే మా అజెండా.ప్రజలను తప్పుదోవ పట్టించడం కాదు, కరీంనగర్ అభివృద్ధికి కలిసి రావాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## బార్ అసోసియేషన్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో.. న్యాయవాది సుధీర్ కుమార్ సంగెంకు సన్మానం



**ఇచ్చోడ అక్షిత న్యూస్:** సమాజ సేవకు గాను ప్రముఖ న్యాయవాది సంగెం సుధీర్ కుమార్‌కు వెల్లింగ్టన్ యుని వార్సిటి సౌతాఫ్రికా వారు గౌరవ డాక్టరేట్ డిగ్రీ తో ఘనంగా సన్మానం చేసిన విషయం తెలిసిందే. బుధవారం ఆదిలాబాద్ న్యాయ వాదుల సంఘం, బార్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సీనియర్ న్యాయ వాదుల తరుపున సంగెం సుధీరు కుమార్ కు ఘనంగా సత్కరించారు. పూల మాలలు, శాలువాలతో సన్మానించా రు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్, ఉపాధ్యక్షులు శ్రీ చందు సింగ్, సెక్రెటరీ కేమ శ్రీకాంత్, సభ్యులు కొర్రి రమణయ్య, భావన సింగ్, ముజాహిద్ ఉస్సేన్, సంగీత, అమరేందర్ రెడ్డి, గంగా రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ నగరంలోని ప్రధాన వీధుల గుండా టవర్ సర్కిల్ వరకు నిర్వహించినహౌజాతీయ జెండా ర్యాలీలో విద్యార్థులు, యువత, మహిళలు, వందలాది మంది ప్రజలతో కలిసి చేతుల్లో జాతీయ పతాకాలను పట్టుకొని పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో సాగిన ఈ ర్యాలీ నగర ప్రజల్లో దేశభక్తి భావనను మరింత పెంపొందించేలా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా దేశ సమైక్యత, జాతీయ గౌరవం మరియు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యతన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజలు విస్తృతంగా విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు , బీజేపీ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు తనుకు సాయికృష్ణ, కార్పొరేటర్లు గుగ్గిల్లపు రమేష్, వంగల పవన్, ఒంటెల సత్యనారాయణరెడ్డి, తాటి ప్రభావతి, గొట్టుముక్కల ఉమారాణి వెంకటరమణ, దేవసాని సరస్వతి సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు బల్బీర్ సింగ్, కన్న కృష్ణ, నాయకురాలు వరాల జ్యోతి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో వైభవంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో కదం తొక్కిన భాజపా శ్రేణులు విద్యార్థులు...**







**లోకేశ్వరం,ఆగస్టు 12 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ లోకేశ్వరం మండల శాఖ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని అత్యంత వైభవంగా నిర్వహించారు. లోకేశ్వరం మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలతో ప్రదర్శన చేపట్టారు. ఈ ర్యాలీ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హైస్కూల్) ప్రాంగణం నుండి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా సాగుతూ 'భారత్ మాతాకీ జై' నినాదాల మధ్య భగత్ సింగ్ చౌక్ వరకు అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగింది.

**దేశభక్తి స్ఫూర్తిని రగిలించడమే ధ్యేయం**

ఈ సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' రాష్ట్ర ఇన్‌ఛార్జ్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి పాండే, మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావనను పెంపొందించడం, త్రివర్ణ పతాకం పట్ల గౌరవాన్ని చాటడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఇంట్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ సమైక్యతను చాటిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు మెండే శ్రీధర్,మండల ప్రధాన కార్యదర్శి ఒడ్నాల మురళీ,నాయకులు కొందాపురం రాజశేఖర్, ఉపాధ్యక్షులు సంతోష్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బొడకె ప్రవీణ్, పరడి నవీన్ రెడ్డి,నాయకులు గంజాల గంగాధర్,మాజీ సర్పంచ్ గంగాధర్తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు భాజపా శ్రేణులు విశేషంగా పాల్గొన్నారు...

## రాంపూర్ గ్రామంలో పిచ్చి మొక్కలను తొలగించండి

**దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఇళ్ల మధ్యలో పిచ్చి గడ్డి మొక్కలు పెరగడం ద్వారా దోమలు వ్యాప్తి చెందుతున్నాయని . దోమలు రాకుండా మందు పిచికారి చేయాలని గ్రామానికి చెందిన సత్యనారాయణ బుధవారం తెలిపారు. గ్రామపంచాయతీ నుండి గడ్డి మందు పిచికారీ చేసి దోమలను నివారించాలని. పిచ్చి మొక్కలు తొలగిపోయేందుకు గడ్డి స్ప్రే చేయాలని సూచించారు. గ్రామంలో వీధులలో రహదారుల వెంట పిచ్చి మొక్కలు విపరీతంగా పెరుగుతున్నాయి అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచు దృష్టి సారించి గ్రామంలో గడ్డి మందు పిచికారి స్ప్రే చేస్తే దోమలు నివారణ అరికట్టవచ్చని అన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై సరైన అవగాహనే నివారణకు మొదటి మార్గం

### అదనపు కలెక్టర్ మధు మోహన్




**గద్వాల అక్షిత న్యూస్:** బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఈసీ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై నిర్వహించిన అవగాహన ర్యాలీని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ప్రారంభించారు. పాత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా క్యూఆర్ కోడ్,బ్రేక్ ఫ్రీ పోస్టర్లను ఆవిష్కరించి, యువతకు హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ "హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై సరైన అవగాహనే నివారణకు మొదటి అడుగని తెలిపారు. వ్యాధిపై ఉన్న అపోహలు, భయాలను తొలగించి ప్రతి ఒక్కరికీ వాస్తవమైన సమాచారం చేరవేయాలన్నారు. హెచ్ఐవీపై అనుమానం ఉన్నవారు ఎలాంటి సంకోచం లేకుండా పరీక్షలు,కౌన్సెలింగ్ మరియు వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

హెచ్ఐవీతో జీవిస్తున్న వారిని వివక్షకు గురిచేయకుండా గౌరవం, మానవతా దృక్పథంతో చూడడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని పేర్కొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న అవగాహన, పరీక్షలు,కౌన్సెలింగ్ మరియు చికిత్సా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా యువత, విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం ద్వారా హెచ్ఐవీ నివారణపై సమాజంలో మరింత చైతన్యం తీసుకురావచ్చని తెలిపారు. యువత స్వయంగా అవగాహన పొందడంతో పాటు ఇతరులకు కూడా సరైన సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు.

"అవగాహన పెంచుదాం. అపోహలను తొలగిద్దాం -- హెచ్ఐవీని నివారిద్దాం అని అదనపు కలెక్టర్ సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,జిల్లా వైద్య శాఖ అధికారి సంధ్య కిరణ్మయి,వైద్య సిబ్బంది,విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## బాల సంక్షేమ మరియు పరిరక్షణా కమిటీ సమావేశం

### బాలల హక్కులు కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### గుండూర్ ఉపసర్పంచ్ ఎన్ రెడ్డి వెంకటరమణారెడ్డి



**నాగర్ కర్నూలు అక్షిత ప్రతినిధి:** బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అనీ గుండూర్ ఉపసర్పంచ్ ఎన్ రెడ్డి వెంకటరమణారెడ్డి అన్నారు.బుధవారం కోనేరు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలందరూ పాఠశాలలో ఉండాలి తప్ప బడి బయట ఉండరాదనీ సూచించారు.18 సంవత్సరాల నుండి బాలికలకు, 21 సంవత్సరాలు బాలురకు వివాహాలు చేయరాదు. పిల్లల అక్రమ రవాణా తరలించరాదు. ప్రతినెలా ఈ సమావేశం నిర్వహించేందుకు గ్రామపంచాయతీలో సర్పంచి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ. కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్, ఏ ఎన్ ఎం రాధా, అంగన్వాడీ టీచర్లు పార్వతమ్మ, కవిత, ఆశ వర్కర్ రేణుక విమల, కృష్ణయ్య చంద్రయ్య బీరయ్య హుస్సేన్ ఈశ్వరయ్య రామచంద్రయ్య పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపల్ 3వ వార్డు లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్ ...కౌన్సిలర్ రాము నాయక్



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ 3వ వార్డు లో మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ వార్డు కౌన్సిలర్ రాము డ్రైనేజ్ పనులను ప్రారంభించారు ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నుండి ఇన్నర్ స్కూల్ వరకు మరియు చిత్తారి రాఘవేందర్ హౌస్ నుండి కన్యాకుమార్ కాంప్లెక్స్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి డ్రైనేజ్ పనిని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ వంశీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస శేఖర్ వాసవి క్లబ్బు గుగ్గిళ్ళ శంకర్ పులిజాల కృష్ణారెడ్డి నరసింహారెడ్డి గోవిందు కృష్ణయ్య కొండూరు నరసింహయ్య పాపిశెట్టి శ్రీనివాసులు సంబు ముత్యాలు గుబ్బ ఈశ్వర్ బాబు చిత్తలూరి రాఘవేందర్ సంపత్ కుమార్ నూనె శ్రీను లక్ష్మణ్ కిరణ్ నరేష్ లలు మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** తలకొండపల్లి మండల కేంద్రంలో తుమ్మ జంగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది, విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మిషన్ భగీరథ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసి ఆ కుటుంబానికి 3000/- వేల రూపాయలు,మృతునీ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ మాజీ మాజీ సర్పంచ్ లలిత జోతయ్య ఉప సర్పంచ్ నూకం కోటిశ్వర్ ముదిరాజ్, వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్, జంగయ్య, పి, కుమార్, ఆంజనేయులు, కిషోర్, నరసింహ, సయులు,కృష్ణయ్య,నర్సింహా,నాయకులు రవికుమార్ దశరథ పద్మ శ్రీశైలం గట్టు సాయిలు యాదయ్య రవికుమార్, దశరథ, మధు,పద్మ శ్రీశైలం గట్టు,సాయిలు,యాదయ్య, చెన్నై చెన్నయ్య, రాములు,చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూమిపై 'పెద్దల' కన్ను!

### ఎస్ఆర్ఎస్పీ భూముల్లో అక్రమ సాగు...

### ఒక్కొక్కరి చేతిలో 5 నుంచి 10 ఎకరాలు...

### ఎమ్మెల్యేకు పేదల వినతి



**లోకేశ్వరం, ఆగస్టు 12 (అక్షిత న్యూస్):** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం ఓవైపు సెంటు భూమి లేక నిరుపేదలు జీవనోపాధి కోసం ఇబ్బందులు పడుతుండగా.. మరోవైపు ప్రభుత్వ భూములు అక్రమ సాగులో ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.లోకేశ్వరం మండలం గాడ్‌చంద గ్రామ పరిధిలోని ఎస్ఆర్ఎస్పీ భూముల ఆక్రమణపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామ పరిధిలో సుమారు 200 ఎకరాల ఎస్ఆర్ఎస్పీ భూమి ఉందని గ్రామస్థులు తెలిపారు. ఈ భూముల్లో కొందరు వ్యక్తులు అక్రమంగా సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఒక్కొక్కరు 5 నుంచి 10 ఎకరాల వరకు భూమిని తమ ఆధీనంలోకి తీసుకుని పంటలు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు.

సొంత భూమి లేక జీవనోపాధికి ఇబ్బందులు పడుతున్న అనేక నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ భూమి కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా.. అర్హులైన పేదలకు మాత్రం భూమి దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్ఆర్ఎస్పీ భూములపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమంగా సాగు చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని కోరుతూ ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌కు భైంసా తన నివాసం లో వినతిపత్రం సమర్పించారు. అధికారులు స్పందించి భూములపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు...

## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం: యూఎస్పీసీ హెచ్చరిక

### పీఆర్సీ అమలులో జాప్యం, పెండింగ్ డీఏలపై ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన



**నర్సంపేట అక్షిత ప్రతినిధి :** దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే మొదటి దశలో భాగంగా పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపగా, రెండవ దశలో భాగంగా నెక్కొండ మండల తహశీల్దార్‌కు వినతిపత్రం (మెమోరాండం) అందజేశారు. రానున్న రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేయాలని నిర్ణయించారు.

పీఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు గడుస్తున్నా ప్రభుత్వం అమలు చేయడం లేదని, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని యూఎస్పీసీ నాయకులు విమర్శించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లకు సంబంధించిన కోట్లాది రూపాయల బిల్లులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. హెల్త్ కార్డుల సక్రమ అమలు లేకపోవడం, అశాస్త్రీయంగా ఉన్న 25వ జీవోను సవరించడం, పర్యవేక్షక పోస్టుల భర్తీ మరియు కేజీబీవీ, మోడల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరినా పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే, ఈనెల 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఈనెల 29న హైదరాబాద్‌లో మహా ధర్నా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అప్పటికీ డిమాండ్లు నెరవేరకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యూఎస్పీసీ నాయకులు బి. జాన్ నాయక్, కుమారస్వామి, బాలాజి, కృష్ణ, జోగయ్య, సత్యనారాయణ, రేణుక, మాలతి తదితరులు పాల్గొన్నారు.